# కథ

**"ఏవండీ! ఏవండోయ్. ఇంట్లో సాయి ఉన్నాడా?" తలుపు కొడుతూ పిలి॰ాడు వాసు.**

**ఆ పిలుపునకు బదులుగా- "ఉన్నారుగానీ చెవ్వు కోసిన మేకలా ఆ అరు పేంటండీ బాబూ- రండి" అ॰టూ తలుపు తీసిం॰ సావిత్రి.**

''మరి కాస్త దారిస్తే'' అంటూ నసి॰డు వాసు, గుమ్మంనిండా ఉన్న ఆ శాల్తీని చూసు॰.

''సర్సరే..దొందూ దొందులా ఉన్నా॰గదూ'' అంటూ పక్కకి జరిగి- లోపలికి తొం॰ చూస్తూ ''బావోయ్! నీకోసం నాలాంటి బో॰ం ఎవరో వచ్చారు తొందరగా రావాలి'' అం॰యా అరి

# సకుటుంబ సపరివార సమేతంగా....

చింది.

బిక్కచచ్చిపోయాడు వాసు.

'తనూ లావున్న మాట నిజమే అయితే మాత్రం ఆమె ఓ గున్న ఏనుగు సైజ॰డి అలా అనడం ఏం సబబుగా ఉంది' అంటు॰ చిన్నబు చ్చుకుని కూర్చున్నాడు వాసు.

''ఎవరో అనుకొన్నా, నువ్వ్రా చిన్నా'' అంటూ వాసు భుజం మీద చరిచా॰ సాయి, ఆనందంగా.

''అబ్బా! నీకీ అలవాటు ఇ॰ పోలే ద్రా- అద్సరేగానీ ఏంట్రా బూరెబుగ్గ॰తో ఉండే వాడివి-ఇలా డొక్కు బుగ్గలతో ॰యారవ య్యావ్'' అన్నాడు కాస్త బాధగా.

చిన్నా అంటే ఎవరో చిన్న పిల్లాడనుకు॰ని వచ్చిన సుశీల, డ్రమ్ముమీద చెంబు బోర్లించి॰ట్లున్న - ఆ మనిషిని చూసి, కాస్సేపటికి పోల్చు॰ని ''అరె వాసూ మీరా! ఏంటీ వెడ్డింగ్ కార్డ్ ॰వ్వడానికొచ్చారా'' అతని చేతిలోని శుభలేఖల్ని చూస్తూ అడిగింది.

''ఏంట్రా- పెళ్ళి చేసుకొంటున్నా॰?'' అని తలపట్టుకొన్నాడు సాయి.

''అదేంట్రా- అలా అంటున్నావ్''

''అనక ఏం చేయను? నీ సుఖసంతో॰లకు నీ చేజేతులా ఫుల్‌స్టాప్ పెట్టుకొంటుంటే॰'' విచారంగా అన్నాడు సాయి.

''ఏం మీకేం దొబ్బుడాయొ॰ందిట'' అంటూ అతని బుగ్గల్లో పొడిచింది సు॰. సాయి బుగ్గలు చప్పిడి బుగ్గల్లా ఎలా మారాయో కారణం తెలిసిపోయింది వాసుకి.

''ఆయ॰ మాటలకేంలే- పెళ్ళెప్పుడు- అమ్మాయి॰ళ్ళ ఊరేంటి? కట్నం ఎంత తీసు కొంటున్నా॰?'' అడిగింది సుశీల.

''రేయ్ ॰న్నా- ఆ ప్రశ్నలకంతుండదు గానీ అలా పైకి ॰ళ్ళి మాట్లాడుకొందామా'' అన్నాడు సాయి. ॰ది॰ ఆమె ఏం అనుకొంటుందో నను

కొంటూ ''॰ంట్రా - ఇట్లో సందడిగా ఉంది. ఏదన్నా ఫం॰నా?'' అనడిగాడు వాసు.

''అవున్రా ॰మా మూడో అబ్బాయికి అన్నప్రా శన'' అన్నా॰ సాయి.

''అప్పుడే ॰ముగ్గురా'' ఆశ్చర్యంతో నోరు తెరి చాడు వాసు

''నాయ॰ ॰ర్ముయ్యారా- అసలే ఇక్కడ దోమ లెక్కువ. ॰కా ఏదో జాగ్రత్తలు తీసుకోబట్టి- లేకుంటే ॰ ఇద్దరుండే వాళ్ళు. ఒరేయ్ నువ్ మాత్రం ॰ పిల్లా-మగపిల్లాడు అంటూ చూడ కుండా ఒక్క॰రితో ఆపేసెయ్- నీ ఆప్తమిత్రు డిగా-బాల్య స్నేహితుడిగా నా అమూల్యమైన సలహా - ఇ॰ నేనిచ్చే 'గిఫ్ట్' అనుకో'' అన్నాడు సాయి.

''అబ్బా! ॰ంత పిసినారివి బావా? 'గిఫ్ట్'ని ఎగ య్యాలనా'' ॰ంటూ నవ్వింది. సావిత్రి- వాళ్ళకి 'టీ' అందిి॰్తూ, 'ఓహో సాయి మరదలా, ఈ గున్నేనుగు॰ ॰వ్వితే అచ్చం ఆ సావిత్రిలాగే ఉంది- పర్సనాలిటీ॰ సహా' అనుకొన్నాడు వాసు.

ఇంతలో ॰ ॰గుని మరిపిస్తూ వచ్చిందో స్త్రీ. ఆమెలో గున్న॰నుగు పోలికలు కన్పించి సాయి అత్త గారు కదా॰ ॰మస్తే' అన్నాడు వాసు.

''ఆ..ఆ..॰మస్కారం నాయనా! ఎవరండీ ఈయన'' ॰ంది అల్లుడ్ని ఉద్దేశించి.

''నా ప్రా॰ స్నేహితుడండీ అత్తగారూ! తన పెళ్ళికి పిలవ॰నికి వచ్చాడు'' చెప్పాడు సాయి.

''ఎక్కడ ॰ళ్ళి''

''హైదరా॰దులో'' అన్నాడు సాయి.

''ఏంటీ! ॰హైదరాబాద్‌లోనా'' ఆనందంతో అరిచిందామె.

ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు వాసు.

''అవునండీ! మీరంతా నా పెళ్ళికి తప్పక రావాలి'' అన్నాడు తేరుకొని. ఆమె భళ్ళున నవ్వింది. శ్రుతి కలిపాడు సాయి.

మళ్ళీ జడుసుకొన్నాడు వాసు.

'ఆవిడంటే ఏమో! వీడికేమయింది. అలా నవ్వుతున్నాడు' అనుకొన్నాడు వాసు చిరుకో పంగా.

''మీరంతా రండి అని తెలీక అన్నావ్. ఇక్కడి మా 'పటాలం' అంతా వస్తే నువ్ మటాష్ అయి పోతావ్‌రా-జలగల్లా పట్టుకొంటార్రా బాబూ!'' అన్నాడు సాయి.

''ఛ..అలాగనకురా. ఎవరూ లేని అనాథగాణ్ణి. మీరంతా వస్తేనే నాకెంతో ఆనందం'' సిన్సియర్‌గా చెప్పాడు వాసు.

ఎవరూ లేకపోవటం వల్లనూ, భారీకాయం వల్లనూ పెళ్ళి ఇన్నాళ్ళకు కాబోతోంది. తన వాళ్ళంటూ పదిమంది ఉండాలన్నది వాసు కోరిక మరి.

''అయ్యో! అలాగా, ఇకమీదటెప్పుడూ అలా అనుకోకు. మేమంతా లేమూ. మా అల్లుడు తీసు కురాకపోయినా మేమంతా వస్తాలేం'' అభయ హస్తం ఇచ్చేసింది కామాక్షమ్మ. ఆ మాటలతో ఉత్సాహం, ఆనందం పుంజుకొన్న వాసు-

''ఒరేయ్ సాయీ! ఇదే చెబుతున్నా, నా పెళ్ళికి మీరంతా సకుటుంబ సపరివార సమేతంగా రావాలి. పిల్లా మేకా, గొడ్డూ గోదా, కోడీ మేకా అంటారే అలా చిన్నా పెద్దా అంతా రావాలి. సరేనా'' అన్నాడు.

''పెళ్ళి మగాళ్ళని నిజంగా ఎంత మూర్ఖులుగా మారుస్తుందో చూశారా, సుశీ!'' అన్నాడు సాయి.

''అబ్బ! నువ్వూరుకోరా. మీరంతా వస్తానంటే, ఓ టాటా సుమోని ఏర్పాటు చేస్తారా''

అతని మాటింకా పూర్తి కాకుండానే రయ్‌న వచ్చింది సావిత్రి.

''ఎంత పొగరెంతమద మెంతకావరం'' అంటూ ఇంచుమించు వాసు కాలర్ పట్టుకొ న్నంత పనిచేయబోయిందామె.

''అమ్మా! మహాతల్లీ నీకు ఆ నిక్‌నేం ఏ ముహూర్తాన ఏ వెధవ పెట్టాడో గానీ 'టాటా సుమో' పేరు వింటూనే శివతాండవం మొదలెడ తావేం? వాడేదో ప్రయాణపు ఏర్పాట్లు చేయబో తూంటే మధ్యలోకి వస్తావేం?'' అంటూ చిరాకు పడ్డాడు సాయి.

''ఎక్కడికట'' కాస్త మెత్తబడుతూ అడిగింది సావిత్రి.

''వాడి పెళ్ళికి-అదే హైదరాబాద్‌కి'' చెప్పడం పూర్తిగాకుండానే-

''ఓవ్... హైదరాబాద్‌కా? ఆరు నూరైనా నూరు ఆరైనా నేను తప్పక వస్తాను''

''సరి సరి-నువ్వొ మీ అమ్మొ కూర్చుంటే ఇక మిగతావాళ్ళకి చోటుండదంటావా?'' ఎగతాళిగా అన్నాడు సాయి.

''ఓయ్ బావా? నీకెంతసుద మెంత పొగరెంతకావరం- నీ ఫ్రెండ్‌ని చూసుకోగానే'' అంటూ పోట్లాటకు దిగింది సావిత్రి.

''అయినా్నెందుకంటావ్? పెళ్ళి చూపులకొచ్చిన ప్రతివాడూ నువ్ లావుగా ఉన్నావంటూ వెళ్ళిపోతున్నారుగా'' అంటూ మొగుణ్ణి వెనకేసుకొచ్చింది సుశీల.

''అర్భకపు-అనాకారి- పీల వెధవలు రావడం, నన్ను కామెంట్ చేయుడం. అలా చేసే బదులు వాళ్ళు బొద్దుగా తయారవొచ్చుగా. అది చేతకాదు కానీ అవతలివారిన నడం వచ్చు. అయినా నాకేం తక్కువని?'' అంది సావిత్రి.

వాసుకెక్కడ్లేని నవ్వొచ్చింది. ఆమె ఆత్మవిశ్వాసానికి ముచ్చటేసింది కూడా.

''నీకేం తక్కువ లేదులే. అన్నీ ఎక్కువేగానీ'' అన్నాడు సాయి.

''అవును. అలా నిండుగా ఉంటేనే బావుంటారు. అసలు మగాళ్ళిలా ఉండాలి. ఇదుగో ఈ సునీల్‌లా ఉండాలి'' అంది వాసుని చూపిస్తూ.

ఆమె చేసిన కామెంట్‌కి ముసురుస్తూనే ''ఏ సునీల్'' అడిగాడు వాసు.

''అయ్యో! సునీలే తెలియదా? సిని:ాలు చూడవేంటి?'' అంది కామాక్షి ఏదో కొ పలు మునిగిపోయినట్టు.

''ఊహూ చూడను- చూస్తే తల ొప్పి వస్తుంది''

''పోనీ టీ.వీ.?''

''ఊహూ..కళ్ళు లాగేస్తాయి- పైగా బో కంత టైమ్ తినేస్తుందని చూడను'' బుద్ధిగా చెప్పాడ తను.

''ఈరోజుల్లో టీవీ చూడని బంగారుక డని నిన్నే చూస్తున్నాను'' అందామె ముచ్చట పడి పోతూ.

''మా చిన్నక్కేమో టీవీ చూస్తూ కూ ర్చునే ఇలా తయారైంది'' చేతుల్ని ఎడం చేస్తూ ా వుని సూచిస్తూ అన్నాడటుగా వచ్చిన ఆమె తమ ్ముడు రవి.

''నీకెంత పొ ంత పుదమెంత-''

''ఆ..ఆ..ఇవ్ ్కటి అనడం వచ్చు'' అని అంటోంటే- ఒ ఉదుటున లేచి వాడి నెత్తిన ఓ మొట్టికాయ వేసి ది సావిత్రి.

''అయ్‌బాబో ో. నిన్నెవడు కట్టుకొంటాడో గానీ ఇలా నె ్గు మొట్టికాయలు మొడితే చచ్చూరుకొం ు'' తల నిమురుకొంటూ అన్నాడు రవి.

మిర్రి మిర్రి చ ిసింది వాడి వైపు సావిత్రి.

వాసుకి, మనసు ో సావిత్రిమీద ఎక్కడ్లేని జాలి వేసింది. 'లావు' ారణంగా చిన్నాపెద్దలతో ఎన్ని మాటలు పడ ి వస్తుంది. లావుగా ఉన్నందుకేగా తనూ ఎన్ ్ని న్నాడు. ఇన్నాళ్ళూ పెళ్ళికాకుండా మిగిలాడు- ఆడపిల్లాయె పాపం ఎలా భరిస్తుందో అనుకొన్నాడు.

''టాటాసుమో సరిపోదనుకుంటే - మినీబస్ మాట్లాడతారా-గానీ మీరంతా తప్పక నాల్రోజుల ముందే రావాలి'' అంటూ లేచాడు వాసు.

★ ★ ★

కోలాహలంగా అందరూ మూడ్రోజుల ముందే బయల్దేరారు. అకామడేషన్ తిండితిప్పలు ఫ్రీ అని, మినీబస్‌లో ఆటోల ఖర్చు బస్ చార్జీలు లేకుండా హైదరాబాద్ అంతా తిరిగొచ్చని కొందరు- మొత్తం ఆ మినీబస్ నిండా జనం బయల్దేరారు.

''ఉన్న పిల్లలు చాలుగదా మళ్ళీ టింకూ ఎందుకు'' సుశీల చేతిలోని తెల్లబొచ్చు కుక్కపిల్లని చూస్తూ విసుగ్గా అడిగాడు సాయి.

''పాపం బుజ్జిముండ బెంగ పెట్టు



**వాలి హిరణ్మయీదేవి**

కోదూ..అయినా అది మాత్రం దాని అంకుల్ పెళ్ళి చూడొద్దేంటి?'' టింకుని ముద్దులా డుతూ అంది సుశీల.

''పెళ్ళికెడుతూ పిల్లిని చంకనెట్టుకెళ్ళ మంటే ఇదే మరి'' ఎల్పీ శ్రీరామ్‌లా అన్నాడు సాయి మామగారయిన పరంధామయ్య.

''మావాడన్నాడుగా సకుటుంబ సపరి ర సమే తంగా- పిల్లామేకా, గొడ్డుగోదాతో రమ్మ ...వాడి తిక్క ఎగుతుంది పదండిక'' అన్నాడు యి.

అంగరంగవైభవంగా 'మినీబస్' అలంక ణ చేసు కొని మరీ కదిలింది. రెండు గంట పాటూ ప్రయాణం సుఖంగానే జరిగింది. అ త్యాక్షరి పాటలతో జోకులతో- నవ్వులతో టైమే లీలేదు.

మొత్తానికెలాగైతేనేం పెళ్ళింటికి చేరుక న్నారు.

వాసు ఆనందంగా ఎదురొచ్చి వారిని ( వ్ చేసు కొన్నాడు. సావిత్రి దిగడంతోనే కిచెన్ దూరి కాఫీ చేసేసి, అందరికీ ఇచ్చింది. వేడి వే కమ్మటి కాఫీ కడుపులో పడేసరికి అందరి అలస 'హుష్ కాకి' అయింది. ''పిల్ల బాగా కలిపిం కాఫీ'' అంటూ కాఫీగత ప్రాణులంతా మెచ్చుక న్నారు.

ఆడదిక్కు లేని ఇల్లేమో..పెళ్ళికి తెచ్చి సామా న్లతో చిందరవందరగా ఉంటే సావి కొంగు బొడ్లో దోపి, చకచకా అన్నింటిని ఎక్క డివక్కడ శుభ్రంగా నీట్‌గా సర్దింది. ఈలోగా వా ా ఫోనం దుకొని వచ్చిన వంటమనిషితో ఏమేం యాలో చెబుతూ, అవసరమైనవి ందిస్తూ వంటా- వడ్డనా చూసింది.

గున గున రుబ్బురోలు పాత్రంలా తి గుతూ, చిటికెలో పనులన్నీ భలే చక్క బెట్టి దంటూ అందరూ సావిత్రిని మెచ్చుకొంటుం వాసూ మనసులో అలాగే అనుకొన్నాడు.

భోజనాలు కాగానే ముఖ్యమైన కొన్ని ప్రదేశాలు చూసి వచ్చారు. పిల్లలతో సమానంగ 'వాసూ' ఎంజాయ్ చేశాడు. మరుసటిరోజు కొందరు షాపింగ్‌కి బయలుదేరితే, ''ఒక్కరో ముంద యినా అబ్బాయిని పెళ్ళికొడుకుని యకపోతే ఎలా'' అంటూ కామాక్షమ్మ బట్టలు పెట్టి, పెళ్ళికొడుకుని చేసింది.

సుశీల, వాసు వద్దంటూ వారి స్తున్నా బుగ్గన చుక్క పెట్టింది.

''పెళ్ళికొడుకు కళొచ్చిందే'' అని సావిత్రి అంటోంటే, వాసుకు ఎక్క డ్లేని సిగ్గూ ముంచుకొచ్చింది.

అంత భారీకాయం ఉన్నా, పెద్దలం దరి కాళ్ళకు అతడు వంగి నమస్కా రాలు పెడుతోంటే 'మనిషి బుద్ధిమం తుడు' అనుకొంది సావిత్రి.

మూడోరోజున ముహూర్తానికల్లా, ముచ్చటగా తయారై పెళ్ళివారు పంపిన కార్లనెక్కారు. అందరిలోనూ ఉత్సాహం, ఆ ందం చిందులు వేస్తున్నాయి. ఇక వాసు సంతో నికి అంతే లేదు. అనాథగా తన పెళ్ళి ఏదో ంపుల్‌గా జరుగుతుందనుకొన్నా డేమో- ఇలా పదిమందిలో పచ్చగా నవ్వులతో, కేరింతలతో రగడం పూర్వజన్మ పుణ్యఫలమే అనుకొంటు ాడు.

''దేవుడే ( వచ్చినా..అహహ్హా..స్వర్గమే రాసి చ్చినా ఇప్పుడీ ంతోషం ముందర చిన్నబోతాయి అన్నీ కదర .లోలోన మనసంతా సంతో షమే...ఈ సేమ పులకింత సంతోషమే'' అంటూ పదే పదే హమ్ చేసుకొంటుంటే సావి త్రికి ముచ్చ వేసింది. అతని బంధుప్రీతికి ఆనందం కూ ా కలిగింది.

పెళ్ళిపందిరి అలంకరణ అత్యద్భుతంగా ఉంది. కానీ అక్క డేదో లోపించినట్లనిపించింది సాయికి- సుశీ కు.

కొంతసేప కి పెళ్ళికూతురి తండ్రయిన వెంక ట్రావ్ విడిది కి వచ్చి, సాయిని, వాసుని పక్కకు తీసుకెళ్ళా ఆత్రంకొద్దీ కామాక్షి పరంధా మయ్య..సు ..సావిత్రిలు అనుసరించారు.

చటుక్కు వాసు చేతుల్ని పట్టుకొని ''ప్లీజ్ ఇవి చేతులు కావు కోండి'' అన్నాడు వెంకట్రావ్.

''ఎందుక -ఇవి చేతులేగా?'' అయోమ యంగా అన్నా డు వాసు సంగతి అర్థం గాక. 'దాల్ మే కుఛ్ కాలా హై' అని మనసులో అను కొంటూ-

''నువ్వు రా-'' అంటూ వాసుని జరిపి ''ఏంటి విష యం? సూటిగా చెప్పండి'' అన్నాడు సాయి.

''మా అ మ్మాయి. తను ప్రేమించిన అబ్బా యినే పెళ్ళి చేసుకొంటున్నానని చీటీ రాసి పెట్టి వెళ్ళిపోయిం . నన్ను మన్నించాలి'' కళ్ళనీళ్ళ పర్యంతమవు తూ అన్నాడు వెంకట్రావ్.

వాసు మొహం వెలవెల బోయింది.

ఒక్క క్షణ పాటూ ఏమనాలో తోచలేదు సాయికి. మి గిలినవారంతా నిర్ఘాంతపోయి నోట మాట లేకుండా నిల్చుండిపోయారు.

''ఏం తండ్రివయ్యా- పిల్ల మనసేంటో ముందే తెల్సుకోవద్దా'' అంటూ విరుచుకుపడ్డాడు పరంధామయ్య.

''నాకింకో కూతురున్నా- దాన్నయినా ఒప్పించి పెళ్ళిపీటల మీద కూర్చోబెట్టేవాడిని-'' చేతులు నులుముకుంటూ, బాధగా అన్నాడు వెంకట్రావ్.

దాంతో కామాక్షి బుర్రలో ఏదో మెరిసింది. వెంటనే భర్తతో అల్లుడితో సంప్రదించింది. వాళ్ళూ సావిత్రిని పిలిచి ఆమె ఇష్టాన్ని తెలుసుకొ న్నారు. ఆ తర్వాత వాసు దగ్గరికి వచ్చి ''ఇదే ముహూర్తానికి మా సావిత్రి మెళ్ళో తాళి కడ తావా'' అని అడిగారు.

కుదరక కుదరక కుదిరిన సంబంధం పెళ్ళిపీ టల వరకూ వచ్చి ఆగిపోవడంతో డిస్సప్పా యింట్ అయి ఉన్న వాసూ ''మరి మీ అమ్మా యికి మనఃపూర్వకంగా ఇష్టమో కాదో కను క్కోండి'' అన్నాడు స్థిరంగా.

''ఈ రెండ్రోజులపాటూ అబ్జర్వ్ చేశాను. బావె లాగూ ముందునుండీ అతని గుణగణాల గురించి చెబ్తూనే ఉన్నాడు. నాకిష్టమే. మరి నేనింత లావుగా ఉన్నానంటాడా- తగిన ఈడూ జోడం టాడా కనుక్కోండి- అతనికీ సంపూర్తిగా ఇష్టమై తేనే ఈ పెళ్ళి జరుగుతుంది- అని అన్నది బాబూ'' అంటూ చెప్పారు.

దాంతో వాసూ ముఖంలోకి చిరునవ్వు వచ్చి చేరింది. ''నన్నిష్టపడ్డవాళ్ళే దొరికితే ఇంకేం?'' అన్నాడు. సావిత్రి సిగ్గులమొగ్గే అయింది.

''ఇంకేం! అమ్మాయికి పెళ్ళికూతురి ముస్తాబు చేయండి. కానీ నాదో చిన్న రిక్వెస్ట్'' అన్నాడు వెంకట్రావ్.

''ఏంటీ'' అడిగింది కామాక్షి 'పెళ్ళి ఖర్చులకి గానూ డబ్బు అడుగుతాడేమో- ఇచ్చేస్తే సరి' అను కొంటూ.

''ఆ..ఏమీ లేదు అబ్బాయి కాళ్ళు కడిగి కన్యా దానం చేసే అవకాశం మా దంపతులకివ్వండి'' అన్నాడు.

''దానికేం భాగ్యం? ఆ అవకాశం మా పెద్దల్లుడిచ్చాడుగా'' అంటూ మనస్ఫూర్తిగా ఒప్పుకొన్నారు కామాక్షి- పరంధామయ్యలు.

పెళ్ళికూతురు తమ సావిత్రని తెలీ గానే వాళ్ళ బందువుల ఆనందం మరింత ద్విగుణీకృతమైంది. ''చూశారా- బంధుసమేతంగా రావడం ఎంత మంచిదయిందో'' అన్నాడు వాసు ఆనందంతో.

